మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మంగళవారం 21 నవంబరు 2023 పేజీలు 8

# భద్రత లేని బతుకులు

- విఐపి సేఫ్
- ట్రాఫిక్, సిగ్నల్స్ జామ్
- పోలీస్.. జనం బేజార్
- నేతల భద్రతకు ప్రాధాన్యం
- ప్రాణసంకటంగా ఖాకీలు, కామన్ మెన్


ప్రమాదంలో గాయ పడ్డ ఓ మహిళా హెూంగార్డ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నేతలు పాల్గొనే సభలు సమావేశాల సందర్బంగా సదరు నేతల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యత బందోబస్తుకు వస్తున్న పోలీసులు, సామాన్య ప్రజలకు లభిస్తుందా? నేతలు వచ్చిపోగానే అంతర్గతంగా బహిర్గతంగా బందోబస్తువిధులు నిర్వహిస్తున్న పోలీసులు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంటున్నా, ప్రజలు ఉత్సాహంతో వెనుతిరుగుతున్నా తిరుగు ప్రయాణం వారికి వీరికి ఎంతవరకు సేఫ్‌గా అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. ట్రాఫిక్ జామ్‌లతో సిగ్నల్స్‌లేక సమాచార వ్యవస్థ కుప్పకూలి పోవడం ఏదైనా ప్రమాదం జరిగితే వైద్య సహాయం అందని ద్రాక్షలా మారడం నిన్నటి కెసిఆర్ ప్రజాఆశీర్వాద సభ అంతకు ముందు జరిగిన సభలే నిదర్శనం అంటున్నారు. ఆదివారం కొల్లాపూర్‌లో సిఎం కెసిఆర్ పాల్గొన్న ప్రజాఆశీర్వాద సభ భందోబస్తుకు వెల్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి ఓ పోలీస్ వాహనం గురికావడం అందులో ప్రయాణిస్తున్న మహిళా హెూంగార్డులు తీవ్రంగా గాయ పడటం జరిగింది. వారిని ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన అంబు లెన్స్ రావడం జాప్యం కావడంతో సాధారణ వాహనం వెనక భాగంలో పడుకోబెట్టి వారిని తీసుకు వచ్చిన దృశ్యం పలువుర్ని కలచి వేసింది. ఈ ఘటన అధికారపార్టీ లేదా విఐపిల పర్యటనల సందర్భంలో పోలీసులు సామాన్య ప్రజల ప్రాణాలతో మిగతా 2లో


నాగర్‌కర్నూల్ సమీపంలో బోల్తాపడ్డ పోలీస్ వాహనం

# బృందాలు ఎన్నికల నిబంధనలు పాటించాలి



## - జిల్లాకు చేరుకున్న ఇద్దరు జనరల్ అబ్జర్వర్‌లు

**గద్వాల మేజర్ న్యూస్:** సాధారణ శాసనసభ ఎన్నికల్లో బృందాలన్ని పనిచేయాలని జిల్లా జనరల్ స్పెషల్ ఎన్నికల అబ్జర్వర్ మిగతా 2లో

# రంగులు

- పాలమూరులో త్రిముఖ పోటీ
- అభివృద్ధే ప్రచార అస్త్రంగా దూసుకెల్తున్న మంత్రి
- చాపకింద నీరులా కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం ప్రచారం
- యువతే టార్గెట్‌గా మిథున్ రెడ్డి ఎన్నికల గురి

## మారుతున్న రాజకీయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం రంగులు మారుతుంది. హోరా హోరి ప్రచారంతో ఆయా పార్టీలు ఎన్నికల రణరంగంలో దూసుకెల్తున్నాయి. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు రోజురోజుకు మారుతున్నాయి. ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుండి ఆ పార్టీలోకి జంప్ జిలానీలు మారుతున్న వ్యవహారం పార్టీ నేతలకు బేజారెత్తింది. అధికార బిఆర్‌యస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పాటు బిజెపి పార్టీ అభ్యర్థులు కూడా నువ్వా...నేనే అనే రీతిలో ఎన్నికల ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మహబూబ్‌నగర్, హన్వాడ మండలాలతో పాటు పాలమూరు మున్సిపాలిటీ ఉంది. ఈ సెగ్మెంట్‌లో దాదాపు రెండు లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు అంచనా. అయితే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల భాగంగా ఈ సెగ్మెంట్‌ల్లో కూడా అభ్యర్థుల మధ్య జరుగుతున్న ప్రచారాన్ని గమనిస్తే ఇక్కడ త్రిముఖ పోటీ జరుగుతున్నట్లు స్పష్టం అవుతుంది. బిఆర్‌యస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దాదాపు 10 సం॥ల పాటు పదవిలో ఉన్నారు. తన హాయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పతకాలే ధేయంగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు, మిగతా 2లో


ప్రచారంలో బిఆర్‌యస్ అభ్యర్థి వి. శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి అభ్యర్థి మిథున్ రెడ్డి

# తెలంగాణ గడ్డపై.. కాషాయం జెండా ఎగరడం ఖాయం

## మహబూబ్‌నగర్‌రోడ్‌షోలో బిజెపి నేత ఈటల రాజేందర్

**మహబూబ్ నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో తెలం గాణ రాష్ట్రంలో జెండా ఎగుర వేసేది బిజెపియే అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్ అన్నారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి ఎపి మిథున్ రెడ్డి మద్దతుగా సోమవారం ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హన్వాడ మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వ హించారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ వద్ద జరిగిన రోడ్‌షో హజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. సియం కెసిఆర్ నన్ను రాచి రంపాన పెట్టినాడు. మూడు నెలల పాటు హుజూరబాద్‌లో ఉండి ఎపి జితేందర్ రెడ్డి అన్న నన్ను గెలిపించారు. మిథున్‌రెడ్డి గెలిపిస్తే నా రుణం తీరుతుంది అన్నారు. తెలంగాణ ప్రజలు ప్రేమకు లొంగుతారు కాని దౌర్జన్యాలకు బెదిరింపులకు, గుండాయిజానికి కాదు అని అన్నారు. ఫెంచన్లు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకుం టున్న పాలకులు ఈ డబ్బులు వాళ్ళ ఇంట్లోనుండి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి వస్తే డబుల్‌బెడ్‌రూంలు కట్టి ఇచ్చే బాధ్యత మాది. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని కెసిఆర్ ఎన్నికల్లో కొత్తగా పెళ్ళైన వారికి తప్పకుండా రేషన్ కార్డు ఇస్తామని హామీలివ్వడం విడ్డూరం. ఈ రోడ్‌షోలో బిజెపి అభ్యర్థి ఎపి మిథున్ రెడ్డి, మాజీ ఎంపి ఎపి జితేందర్‌రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఈటల రాజేందర్



# ఆలోచించి ఓటు వేయండి

## మంత్రి నిరంజన్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కళ్ళ ముందు జరిగిన అభివృద్ధి చూసి ఆత్మసాక్షిగా ఓటు వేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గోపాల్పేట మండలంలో మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డితో కలిసి ముమ్మరంగా ప్రచారం చేశారు ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా ముళ్ళ కంపలు వయ్యారి భామలు చెట్లు దర్శనమిచ్చేవని నేడు పచ్చని పొలాలతో వంటలతో దర్శనమిస్తుందని తెలిపారు ఈ ప్రాంతానికి సాగు నీరు తీసుకొచ్చారని గుర్తు చేశారు ఒకటేసారి ఎమ్మెల్యేగా గెలిచిన కానీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దేశానికి అన్నం పెట్టే రైతన్నల శాఖ వ్యవసాయ శాఖ మంత్రి అప్పజెప్పడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. మరొకసారి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే 25 లక్షల రూపాయలతో ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి నాకెందునాధుని మాట్లాడుతూ గోపాలపేట మండలాన్ని చేసింది నేనేనని గతంలో కరెంటు సమస్యతో ఇబ్బందులు ఉండేదని సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా తొలగించినట్లు గుర్తు చేశారు గతంలో నా గెలుపులో కీలకపాత్ర గోపాలపేట మండలమే నని నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ఈ మండలాన్ని మరిచిపోనని తెలిపారు మంత్రి సమక్షంలో మండలంలోని తాడిపర్తి గోపాల్పేట చెన్నూరు గ్రామాల నుంచి పెద్ద మొత్తంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు గోపాలపేట మండలంలోని తాడిపర్తి గోపాల్పేట చెన్నూరు పాటిగడ్డ తండా ధర్మతాండ బుద్ధారం జంప్లతాండ లక్ష్మీ తండా వల్కేపాడు కర్ణమయ్యకొండ తండా లక్ష్మీదేవి పల్లి తండా చాకలి పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు మంత్రి వెంట జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి నాగం తిరుపతిరెడ్డి డాక్టర్ భూపేష్ ఎంపీపీ సంధ్య జెడ్పిటిసి మంద భార్గవి గోపాలపేట మండల నాయకులు కోదండమ్ తిరుపతయ్య యాదవ్ రాజేష్ గౌడ్ సర్పంచ్ శ్రీనివాసులు ఉన్నారు.



## రంగులు మారుతున్న రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

రైతు భీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, డబుల్‌బెడ్రూంలు వంటి పథకాలు ఈ ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఉంటాయని బిఆర్‌యస్ పార్టీ భావిస్తుంది. మంత్రి కూడా తన హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. చేసిన పనులే తనను గెలిపిస్తాయని శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధే ప్రచార అస్త్రంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంఎల్‌ఏ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు చాపకింద నీరులా ప్రచారం చేస్తున్నారు. ప్రక్క రాష్ట్రం కర్ణాటకలో అమలు చేస్తున్న 6 గ్యారెంటీ స్కీంలను ఇక్కడ కూడా అమలు చేస్తామని హామీ ఇస్తున్నారు. 10 ఏళ్ళపాటు బిఆర్‌యస్ పార్టీ సాగించిన అరాచకాలు, దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ పోలీస్ కేసుల వల్ల పేద ప్రజలు పడ్డ ఇబ్బందులను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో తమకు ఓటు వేయ్యవలిసిందిగా కోరుతున్నారు. ముఖ్యంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాయంలో జరిగిన అవినీతి సంఘటనలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార అస్త్రంగా వాడుకుంటున్నది. పార్టీకి క్యాడర్ ఉన్న ప్రాంతాలతో పాటు అన్నిచోట్ల వ్యూహాత్మకంగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. భారతీయ జనతాపార్టీ విషయానికి వస్తే మహబూబ్‌నగర్ నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఎపి మిథున్ రెడ్డి ఈ సారి కొత్తగా రాజకీయ ఆరంగ్రేటం చేసిన యువత ఓట్లే టార్గెట్‌గా ఎన్నికల బరిలో దిగారు. తన తండ్రి మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి ప్రోత్సహంతో బిజెపి నుండి బరిలోకి దిగిన మిథున్ రెడ్డి ఇక్కడి పార్టీ క్యాడర్‌తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో టిఆర్‌యస్ పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలతో, దౌర్జన్య సంఘటనాలను ఎత్తిచూపుతు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బిజెపి అభ్యర్థి మిథున్ రెడ్డి మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో బిజెపి అగ్రనాయకులు ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీలతో పాటు ఇండిపెండెంట్‌ల్లు కూడా ఎవరికి వారుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బహుజన వాదమే లక్ష్యంగా ఇండిపెండెంట్ అభ్యర్థి మెట్టుకాడి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మండలంలోని రాంచంద్రపురం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి బడుగుబలహీన వర్గాలతరపున తనను ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు యందు బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మండల శాఖ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగిందనీ తెలిపారు కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థిని విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోత్సహించి విద్యాభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే శ్రీరామ్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు విద్యలో ఉన్నత ఆశయాలతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మాట్లాడారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చందులాల్. శంకర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుమయ్య దర్శనం..సర్వపాపహరణం..!



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** కొలిచిన వారికి కొంగుబంగారం, పల్లెజనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమయ్యను దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం .కార్తీక మాస తొలి సోమవారం సందర్భంగా కురుమయ్య కొండకు భక్తుల తాకిడి అధికమైంది. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని పల్లెజనుల నమ్మకం. స్వామివారికి దాసంగాలతో భక్తులు మొక్కులు సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం జాతరమైదానంలోని వ్యాపార సముదాయాలు యాత్రికులతో సందడిగా మారాయి. కార్తిక తొలి సోమవారం సందర్భంగా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామిని ప్రార్థించారు. భక్తులతో కురుమూర్తి కొండ పులకరించింది.

## భద్రత లేని బతుకులు

(మొదటి పేజీ తరువాయి)



వాహనంలో గాయపడ్డ హెూంగార్డులను తరలిస్తున్న దృశ్యం

చెలగాట మాడే పరిస్థితి కనిపిస్తుంది. నేతల భద్రకు ఇచ్చిన ప్రాధాన్యత ఆకార్యక్రమంలో పాలుపంచుకుంటున్న పోలీస్‌లకు సామాన్యులకు ఇచ్చేపరిస్థితులు లేకుండా పోవడందురదృష్టకరంగా మారిందన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.

● విఐపి, వివిఐపి కార్యక్రమాలు వారికి సంబంధించిన బహిరంగ సభల సమయంలో పోలీసులకు, సామాన్యులకు కత్తి మీద సాములా మారింది. సదరు విఐపి కార్యక్రమం ముందునుండే అధికారులు ముఖ్యంగా పోలీస్ హడావిడి ప్రారంభమవుతుంది. ఇటీవల అధికార పార్టీ నేతలు వచ్చినప్పుడు వారికి ఎలాంటి నిరసనలు అడ్డకులు లేకుండా ముందస్తు హడావుడి వుంటుంది. సదరు నేత వచ్చి వెల్లే వరకు పోలీస్ శాఖ క్షణం క్షణం అంటూ ఊపిరి బిగబట్టి విధులు నిర్వహిచాల్సి వస్తుంది.నేతలు లేదా పార్టీలు చేసే పాపాలనుండి ప్రజా ఆగ్రహం సెగ తగలకుండా వారిని సురక్షితంగా కార్యక్రమానికి తీసుకు రావడం తిరిగి పంపించడంలో పోలీస్ శాఖలోని సివిల్, స్పెషల్ ఎస్బీ,ఇంటలి జెన్సి అధికారులు సిబ్బంది నానా హైరానా పడాల్సి వస్తున్నది ఎక్కడ ఏచిన్న అవాతరం వచ్చినా ఎక్కడ చర్యలకు గురిఎకావల్సి వస్తుందోనన్న భయంతో బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వస్తున్నది.

**హుష్ కాకి..** సదరు అధికార పార్టీ నేత లేదా విఐపి తమ జ్యుడిజక్షన్ దాటి వెల్లగానే ఖాకీలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఐతే ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. విఐపి భద్రతకు ఇచ్చిన ప్రాధాన్యత సదరు విఐపి కోసం తరలించ బడ్డ జనం వారిని తీసకు వచ్చిన వాహనాలు రోడ్లపై అడ్డదిడ్డంగా వెల్లడం షరా మామూలుగా మారింది. అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత ర్యాష్ డ్రైవింగ్, మద్యం మత్తులో జనం చేసే వీరవిహారంతో గంటల తరబడి ఎక్కడి కక్కడ ట్రాఫిక్‌తో పాటు సెల్ సిగ్నల్స్ కూడా కట్ అవుతున్నాయి. సదరు నేత బహిరంగ సభాస్థలి నుండి గ్రామాలలోకి వెల్లే దారిలో ఐదైనా ప్రమాదం జరిగితే గంటల కనీసం అంబులెన్స్‌కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. ఇందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల జరిపిన రెండు పర్యటనలే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కొల్లాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు విధినిర్వహణ కోసం ఇతర ప్రాంతంనుండి వచ్చిన పోలీసు వాహనం నాగర్‌కర్నూల్ సమీపంలోని దేశి ఇటిక్యాల వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనంలోనే మహిళా హెూంగార్డులు ఇరుక్కు పోవడం తీవ్రంగా గాయ పడటం జరిగింది. వారిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ రావడంలో కూడా జాప్యం జరిగితే సాధారణ వాహనం వెనక ట్రాలీలాంటి భాగంలో వారిని పడుకోబెట్టుకుని ఆసుపత్రికి తరలించడం చూసేవారి మనస్సును కలిచి వేసింది. అందరిని రక్షించే పోలీసుల పరిస్థితే ఇంత దారుణంగా ఉంటే సామాన్యులను పట్టించుకునే వారెవరంటూ అక్కడున్న వారు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.

## బృందాలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

అజయ్ వినాయక్ ఐఏఎస్ (రిటైరేడ్), దీపక్ మిశ్ర, ఐపిఎస్ (రిటైరేడ్) అన్నారు. సోమవారం జిల్లా కు చేరుకున్న ఇద్దరు జనరల్ అబ్జర్వర్‌లకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్ పి రితి రాజ్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఐడీఓసీ కాన్ఫరెన్సు హాలు నందు జిల్లాకు కేటాయించబడిన పోలీస్ పరిశీలకులు అనుపమ్ శర్మ ఐపిఎస్, సాదారణ ఎన్నికల పరిశీలకులు పి. వసంతకుమార్ఐ ఏఎస్ లతో కలిసి శాసన సభ ఎన్నికలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రిటర్నింగ్ అధికారులు, పోలీస్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా 1950 టోల్ ఫ్రీనెంబర్‌కు, అదే విధంగా ఫిర్యాదుల సెల్‌కు వచ్చే అన్ని ఫిర్యాదులను ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి నిర్వహించాలని రాష్ట్ర స్థాయి ప్రత్యేక పరిశీలకులు సూచించారు. రాష్ట్రస్థాయి ప్రత్యేక పోలీస్ పరిశీలకులు, ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అదనపు బలగాలను రిజర్వులో ఉంచుకోవాలని, సమస్య ఉత్పన్నమైనప్పుడు అత్యవసర సమయంలో వినియోగించుకోనెలా పోలీస్ సిబ్బంది ఉండాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు గద్వాల్, ఆలంపూర్ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన వివరాలను వివరించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో 33 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 590 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4 లక్షల 89 వేల ,945 మంది ఓటర్లు ఉన్నారని, నవంబర్ 30న వారి ఓటు హక్కును వినియోగిస్తారని తెలిపారు. కొత్తగా ఓటరు గుర్తింపు కార్డులు పొందిన వారి ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, ఈవీఎం ల రాండమైజేషన్ ఫామ్ 12-డి పంపిణీ, హెూమ్ ఓటింగ్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఆనంతరం ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను, ఈ నెల 30న జరుగబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ శాఖ పరంగా తీసుకున్న చర్యలను స్పెషల్ ఆబ్జర్వర్ కు వివారించారు. అందులో భాగంగా ఎన్నికల కోడ్ నుండి ఇప్పటి వరకు సీజ్ చేసిన నగదు, ఇతర వస్తువులు, సీజ్ చేసిన లిక్కర్ కేసుల వివరాలు, ఎంసీసీ వాయిలెన్స్ కేసుల వివరాలు, సర్వ్ చేసిన ఎన్బిడబ్ల్యూఎస్ వివరాలు, బైండోవర్ కేసులు వివరాలు తెలియజేశారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఏ ఇన్సిడెంట్ జరిగిన తక్షణ చర్యలు చేపట్టేవిధంగా క్యూఆర్టి టీమ్‌లు, సిఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు విధులలో ఉంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నియమించిన సిబ్బంది వివరాలు తెలియజేశారు. స్ట్రాంగ్ రూంలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు పి. వసంత కుమార్, ఐఏఎస్ , పోలీస్ పరిశీలకులు అనుపం శర్మ ఐపిఎస్, రిటర్నింగ్ అధికారులు అపుర్వ చౌహాన్, రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ , ఆర్ డి ఓ చంద్రకళ, ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు ఉన్నారు.

## ఓటు హక్కు కలిగిన ప్రతి విద్యార్థి ఓటు వేయాలి : ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్ మిశ్రా

**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఈనెల 30న నిర్వహిస్తున్న పోలింగ్ లో కలిగిన ప్రతి విద్యార్థి పాల్గొని ఓటు వేయడమే కాకుండా వారి తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారితో సైతం ఓటు వేయించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్ర అన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులకు తెలియజేశారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు ముఖ్యమైనదని ,అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు వేయాలని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు మాట్లాడారు. స్వీప్ నోడల్ అధికారి, డీఈఓ రవీందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అంతేకాక ఓటర్ అవగాహనకై "నేను తప్పనిసరిగా ఓటు వేస్తామని" చేపట్టిన సంతకాల ప్రచారాన్ని ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

## అబద్దాల పాలన చేస్తున్న బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలి

### - జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మరళి




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** అసమర్ధత, అబద్దాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 20 వరోజు సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్,బిజినెపల్లి లలో కొనసాగింది. సందర్భంగా జరిగిన సభలలో జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందన్నారు నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు రైతులు కానీ రైతులకు జేబులు నింపుతుందన్నారు. చిన్నస్థాయి రైతులు, రైతు కూలీల బతుకులు అధ్వానంగా మారాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాలలో ఉన్న నల్ల ధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని , ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు 16లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. మోడీ విధానాలను 9 ఏళ్లుగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ లక్ష్మి నారయణ,ప్రొపెసర్ పద్మజా షా,ప్రొపెసర్ వినాయక్ రెడ్డి, నైనాల గోవర్దన్, , యస్ ఎల్ పద్మ ,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రామకృష్ణ, పులి కల్పన ,నిర్మల సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము, సారన్న, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ అభ్యర్థి బర్రెలక్క (శిరీష) ప్రచారంలో నవాబ్‌పేట యువత



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బర్రెలక్క అలియాస్ శిరీష ఎమ్మెల్యే అభ్యర్థిగా నిరుద్యోగుల తరుపున నామినేషన్ వేయడంతో నిరుద్యోగుల తరపున చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు కొల్లాపూర్ వెల్లి ప్రచారంలో పాల్గొని 5000 అర్థిక సహాయం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ నాయకులు



**మహబూబ్‌నగర్అర్బన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2001 మహబూబ్‌నగర్‌లో బెక్కరి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పాత పాలమూరులో టిఆర్ఎస్ పార్టీ జెండాను స్థాపించిన తెలంగాణ ఉద్యమకారులు టి.చంద్రశేఖర్, టి.నాగరాజు 2011-2014లో తెలంగాణ ఉద్రిక్త సమయంలో కీలకపాత్ర వహించినారు, టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయం నుండి 2014-2023 టి ఆర్ ఎస్ కి కీలకమైన కార్యకర్తలుగా పనిచేశారు. కానీ టి ఆర్ ఎస్ పార్టీ నుండి నేటి వరకు ఎలాంటి లబ్ధి పొందలేదు. సోమవారం డీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, కర్ణాటక మంత్రివర్యులు బోసురాజు, మహబూబ్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు తుప్పుడ చంద్రశేఖర్, తుప్పుడ నాగరాజులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎ.నాగరాజు, కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరికలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన 20 మంది యువకులు బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర. బాలన్న, దేవరకద్ర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి సమక్షంలో సోమవారం భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలన్న మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధిని చూసి యువకులు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని, తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని మోడీ ప్రకటించారని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించగలరా.... అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నంబిరాజు, రమేష్, వెంకటేష్ సాగర్, సురేందర్ రెడ్డి, వేగనాథ్ , బుచన్న యాదవ్, కావలి రాజు, రమేష్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి పర్ణిక రెడ్డికి టిఎమ్ఆర్‌పిఎస్ మద్దతు

### - టిఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక బాలరాజు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎంఆర్పిఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎలుక బాలరాజు కాంగ్రెస్ అభ్యర్థి చిట్టెం పర్ణికరెడ్డికి తెలంగాణ ఎమ్మార్పీఎస్ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. ఎలుక బాలరాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనల్లో మాదిగలకు మోసపూరిత మాటలు చెబుతూ ఇక నారాయణపేట నియోజకవర్గం మాదిగలు మోసపోవడనికి సిద్ధంగా లేరని ఇకనైనా నా మాదిగ జాతి మేలుకోవాలని ముందు ముందు మంచి రోజులు వస్తాయని మనం అనుకున్న లక్ష్యం సాధించాలని ఒక ప్రకటనలో తెలిపారు. టి.ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు గద్దె గూడెం వెంకటేష్ బోరింగ్ కొండప్ప లింగి కొండప్ప మేకలి కడపయ్య బండవల్లి ఆంజనేయులు ఎలుక వెంకటయ్య ఎలుక శ్రీనివాసులు కొత్తల్ల కథలయ్య రాజేందర్ మరి ఇంకేంటి కడపయ్య రాఘవేందర్ మాల శివ గుంతపాటి మూర్తి జోగు కడపయ్య ఎలుక ప్రతాపం కొమ్ము బాలరాజు జైలు రామచంద్రయ్య జై దు కాశన్న ఎన్ రామచంద్రయ్య వి నాగయ్య జైదు బాలస్వామి ఎలుక నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఇశ్రంపల్లి గ్రామంలో ఊరు ఊరంతా కదిలి వచ్చి జిఎంఆర్‌కు ఘనస్వాగతం పలికిన ఇస్రంపల్లి గ్రామస్తులు. 36 మంది, పుట్టపల్లి గ్రామంలో 65 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీ. మధుసూదన్ రెడ్డి. ఇశ్రంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కురువ మన్యం, వాకిటిగడ్డం, రాజు, కురువ చంద్రయ్య, షబ్బీర్, కురువ గోవిందు, కృష్ణయ్య, జనమోని అంజన్న, ఉల్లి కొండన్న, కావలి రాజు, చైనమోనీ ఉషన్న, 36 మంది బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్‌ను వీడి, కౌకుంట్ల మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి మరియు జిఎంఆర్ సమక్షంలో, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇస్రంపల్లి గ్రామ ప్రజలు, పుట్టపల్లి బాబు శేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండన్న ,శేఖర్, పుట్టపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వట్టే జానయ్య యాదవ్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలి

### - బి.ఎస్.పి మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షుడు కావలి రవికుమార్ యాదవ్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీఎస్పీ సూర్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై అతికిరాతకంగా కొడవళ్ళు,గొడ్డలి తో దాడిచేసిన విషయమై మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ ఏలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు కేటాయించిన పార్టీ బి ఎస్‌పి పార్టీ మాత్రమే. అందులో మన బహుజన బిడ్డ బి.సి.లో యాదవ సమాజ వర్గానికి చెందిన బిఎస్‌పి సూర్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై ఆధిపత్య కులానికి చెందిన బి. ఆర్.ఎస్. ఎమ్మెల్యే అభ్యర్థి జగదీష్ రెడ్డి అతి దారునముగా కుట్ర పన్ని, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ఈ పోరాటంలో మన బహుజనుడు సూర్య పేట గడ్డ మీద బి.ఎస్.పి జెండా ఎగురేసి, బీసీ ల సత్త ఏమిటో చూపించే క్రమంలో జగదీష్ రెడ్డి అనుచరులు వట్టే జానయ్య యాదవ్ పై అతికిరాతకంగా కొడవళ్ళు, గొడ్డలి తో దాడి చేసి చంపే ప్రయత్నం చేశారు.దాడి చేసిన వ్యక్తులను వెంటనే కేసులు నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు అరవింద్,ధన్వాడ మండల మైనార్టీ కన్వీనర్ మైముద్,మండల కో ఆర్డినేటర్ గుర్రం రాజు,కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ తీర్మలేష్,ఆనంద్,భాను,నరేష్ తదితులు పాల్గొన్నారు.

## గున్ముక్ల, మాత్రోనిపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక : మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ ముదిరాజ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 40మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పి.బి బాలయ్య మాజీ వార్డ్ నెంబర్, చిన్న నరసప్ప, చిన్న తిమ్మయ్య, కొండాపూర్ నాగప్ప, అనంతరెడ్డి, నడిపి నరసింహులు గౌడ్, శివ శంకర్ గౌడ్, చిన్న నరసింహులు గౌడ్, మాస కోళ్ల కురుమక్క, గండి గోవిందమ్మ, పెద్దబాల ఎల్లమ్మ, బిఅనంతమ్మ, బీపీ మణమ్మ, దొబ్బలి యశోద, కావలి శ్రీనివాసులు మాత్రోని పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ బిజెపి పార్టీ ఆంజనేయులు వార్డు నెంబర్, ఎస్ రాములు,. వై ఆంజనేయులు, వై పెద్ద నరసింహులు, వై చిన్న నరసింహులు, వై చిన్న రాజు, వై పెద్ద బాలయ్య, వై పెద్ద హనుమంతు, జై భగవంతు, జై శ్రీనివాసులు, ఎన్. నారాయణ, ఎస్ వెంకటేష్, జై లక్ష్మయ్య, జి గోవర్ధన్, బి రాజు వీరికి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. కెసిఆర్ పథకాలు మరియు స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లో ఆకర్షితమై బిఆర్ఎస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ధన్వాడ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి గున్ముక్ల లాయర్ రగోతం రెడ్డి. మాజీ ఎంపిటిసి సభ్యులు గౌని శ్రీనివాస్ మాత్రోని పల్లి సర్పంచ్ శాంతమ్మ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించండి

### - బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్రలో బిజెపి అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న కోరారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు పొన్నకల్ గ్రామంలో బిజెపి అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామ పంచాయతీలకు కేసీఆర్ రూపాయి ఇవ్వకుండా వారితో పనులు చేయించి సర్పంచులు ఆత్మహత్య చేసుకునే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని తయారు చేశాడని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, కెసిఆర్ ఇంటికి మాత్రం కొడుకు, కూతురు, అల్లుళ్లకు మంత్రి పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నంబిరాజు, రమేష్, వెంకటేష్ సాగర్, సురేందర్ రెడ్డి, వేగనాథ్, బుచన్న యాదవ్, కావలి రాజు, రమేష్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**Format C-1**

**Declaration about Criminal Cases:**
(As per the judgment dated 25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil)No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr).
Name and Address of the Candidate: **CHINTHA SAIBABU**
Father's name: **MASHAIAH, R/O H.No. 6-58, Kondanagula Village, Balmoor Mandal, Nagarkurnool District, Telangana state.**
Name of the Political Party: **DHARMA SAMAJ PARTY (DSP)**
Name of the Election: **GENERAL ELECTION TO TSLA -2023.**
Name of the Constituency: **082 ACHAMPET (SC) Assembly Constituency.**
I, **CHINTHA SAIBABU** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| Pending Criminal cases. | | | | Details of about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Court | Case No. and Status of case. | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of orders. | Descrtiption of offence(s) & Punishment Imposed. | Maximum Punishment imposed |
| 01 | J.F.C.M. Achampet. | Cr. No. 19/2022 Balmoor P.S CC No. 225/2022 (For Trails on 08-01-2024) | U/Sec. 447, 427, 153(A) R/w 34 IPC & Sec3 of PDPP Act | NIL | NIL | NIL |

**In the case of election to Council of State or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.**

**Sd/- CHINTHA SAIBABU**
(82) - Achampet, (DSP) Candidate.

## ఎన్నికల ఖర్చుల వివరాలు చూపించాలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రజా ప్రతినిధులు ఎన్నికల ఖర్చు వివరాలను రిజిస్టర్లలో ప్రతి రూపాయికి గడువులోగా లెక్కలు చూపాలని ఎన్నికల పరిశీలకులు సమీర్ కుమార్ జా ఆదేశించారు. సోమవారం అల్లంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యాడ్ సమావేశం హాలులో టిఆర్ఎస్ ఐఎఎన్సి బిఎస్పి ఏఐఎస్పి బిసిఐ రాజకీయ పార్టీల ప్రతినిధులను స్వతంత్ర అభ్యర్థులను ఒక్కొక్కరిని పిలిచి ఎన్నికల రికార్డులను పరిశీలకులు సమీర్ కుమార్ జ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏ బి సి రిజిస్టర్ లలో అన్ని ఖర్చుల నమోదు తప్పనిసరి అని అన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన రాజకీయ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చుల జరిగింది పరిశీలకులు మాట్లాడుతూ సభలు సమావేశాలు ప్రచారానికి సంబంధించిన లెక్కలు అభ్యర్థులకు అందించిన రిజిస్టర్ లలో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఉద్యానవన అధికారి అక్బర్ ఎన్నికల ఖర్చుల అధికారులు నరేందర్ రెడ్డి మహేష్ వివిధ రాజకీయ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చిన్న చింతకుంట, మేజర్‌న్యూస్:** చిన్న చింతకుంట మండలము లోని ఫర్దిపూర్ గ్రామ పరిధిలోని గోప్య నాయక్ తాండ గ్రామ పంచాయతీ తాండ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ చంద్రు నాయక్ ,వార్డు సభ్యుడు నాను నాయక్, నాయకులు రమేష్ నాయక్, కిషన్ నాయక్, రవి, నాయక్‌తో పాటు మహిళలు, ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను బారీ మెజార్టీతో గెలిపించాలని జిఎంఆర్ కోరారు.

## ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మాస్ పోలింగ్ నిర్వహించగా అధిక మెజార్టీతో గెలుపొందిన శివకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు జుర్రు నారాయణ, ఉమాపతి రెడ్డి, శారద, అరవింద్ ప్రకాష్, రాకేష్ , సుగుణ, విజయలక్ష్మి, సూర్య ప్రకాష్ , గీతశ్రీ, అఫ్రోజ్ , వింధ్యారాణి, రాధిక, భాస్కర్ పాల్గొన్నారు.

## కావలి అశోకును అభినందించిన మంత్రి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెబ్బేరు నుంచి శబరిమల వరకు పట్టణానికి చెందిన కావలి అశోక్ పాదయాత్ర చెప్పారట్టారు. శబరిమల యాత్ర ముగించుకుని సోమవారం వనపర్తి కి వచ్చిన నేపథ్యంలో జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. కావలి అశోక్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని 31 రోజులు పాదయాత్రగా వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెలుగొండ గ్రామానికి చెందిన కటిక బాలాజీ అనే వ్యక్తి ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి సోమవారం నాడు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## త్రాగునీరు, 24గంటల విద్యుత్ ఇవ్వని కాంగ్రెస్‌కి ఓటు ఎలా వేస్తారు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పెట్ మండలంలోని మల్లారెడ్డి పల్లి రుక్కంపల్లి యన్మన్గండ్ల లోకిరేవు లింగం పల్లి కిషన్ గూడ గుబ్బని తాండా రేకులచౌడాపూర్, కొల్లూరు, చౌడూరు,దేపల్లి, వెంకటేశ్వర, సత్రోనిపల్లి తాండాలలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పల్లెలలో పండుగ వాతావరణం వచ్చిందని ముఖ్యంగా త్రాగునీరు సాగునీరు కరెంటు గురుకుల పాఠశాలలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ దళిత బంధు రైతుబంధు పింఛన్ ప్రాజెక్టులు పథకాలాన్ని ప్రతి బీదవానికి ఎటువంటి అంతరాయం లేకుండా అందుతున్నాయని రైతుల వద్దకే వచ్చి ధాన్యం కొలుగోలు లాంటి మరి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందని అందుకే పని చేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వివిధ గ్రామాల ప్రజలను కోరారు , మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు 3000 ఫించన్లు ప్రతి ఇంటికి భీమా 400లకే వంట గ్యాస్ ఆరోగ్య శ్రీ కింద 15 లక్షలతో వైద్య సదుపాయాలు, రైతు బంధు 16000 వేలకు పెంచాలని నిర్ణయించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అని నూతన మేనిఫెస్టో తయారు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ మెండె లక్ష్మయ్య సంతోష్ రెడ్డి యువత అధ్యక్షుడు మెండె శ్రీనివాస్ ప్రకాష్ సంజీవరెడ్డి ముడా డైరెక్టర్ గండు చెన్నయ్య సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాంప్రసాద్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిరెడ్డికి బియ్యం రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుల్ల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:.** గత తొమ్మిదిన్నర సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో గ్రామాలలోఅభివృద్ధి శూన్యమని మట్టి రెడ్డి బియ్యం రెడ్డిలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని మహాదేవుని పేట్ మమ్మాయిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో 30 సంవత్సరాలు అధికారం ఇచ్చిన నాగం జనార్ధన్ రెడ్డి పేద ప్రజల బియ్యాన్ని సైతం వదలకుండా కాజేసీ బియ్యం రెడ్డిగా అపవాదు మూటకట్టుకున్నారని మరోవైపు నాగర్ కర్నూల్ ప్రజలకు ఆది చేస్తా ఇది చేస్తానని గొప్పలు పలికి నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో వంద్రు మట్టి తరలించి కోట్లు కూడగట్టుకుని మట్టి జనార్ధన్ రెడ్డిగా నామకరణం పెట్టించుకున్నాడని అలాంటి నాయకుల ఇద్దరు ఏకమై మరోసారి అధికారం కోసం పాకులాడుతున్నారని వారికి ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలకు తెలుసా అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమాజాన్ని భయపెడుతూ పాలన కొనసాగించారని అన్నారు అదేవిధంగా నాగర్కర్నూల్ నియోజకవర్గంలో ప్రశ్నించిన ప్రజలపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఆ నియంత పాలనను అంతమొందించడానికి నియోజకవర్గంలోని ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు నియోజకవర్గంలో డబల్ బెడ్ రూములు గాని రేషన్ కార్డులు గాని ఆయన పాలనలో ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అని బడుగు బలహీన ప్రజలను ఆదుకుంటుందని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజల ముందుకు వస్తున్నదని తప్పకుండా ఆశీర్వదించి ఆదరించి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు. గ్రామాలలోని ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి హరిచరణ్ రెడ్డి సువాసన రెడ్డి కొండ మణెమ్మ నాగేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు ఎంపీటీసీ ఆంజనేయులు రాజు వివిధ గ్రామాల ప్రజలు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పక్కగా ఏర్పాట్లు ఉండాలి : కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

**లింగాల, మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో పక్కగా ఏర్పాటు ఉండాలని, ఓటర్ల అందరికీ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులకు ఆదేశించారు. లింగాల మండలంలోని అంబటిపల్లి, లింగాల, బాకారం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పర్యటించారు. ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల నెంబర్ 192,193,194,195,200,205,185 పలు పోలింగ్? కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా పోలింగ్? కేంద్రాలల్లో ఎన్నికల నిబంధనల అనుసరించి అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు విద్యుత్?,ఫ్యాన్ల ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేశారు. లింగాల పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఎత్తుగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దివ్యాంగులు వీల్ చైర్ తో వచ్చే విధంగా తక్కువ ఎత్తులో ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు 22వ తేదీ వరకు 100 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించడంతో పాటు అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను కలెక్టర్? హెచ్చరించారు.కలెక్టర్ వెంట లింగాల యంపిడీఓ గీతాంజలి, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీసీ సీఎం కావాలంటే బిజెపిని గెలిపించాలి

### - కేంద్రమంత్రి, భగవత్ కుబ, దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ కు మోడీ ప్రభుత్వము 2. 50 కోట్ల నిధులు కేటాయించిందన్నారు బిజెపి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు పనులను ప్రజలకు వివరిస్తూ దేవరక ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు చిన్నచింతకుంట మండల కేంద్రంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నిర్వహించిన ప్రచార కార్యక్రమం లో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ కులస్తులు బిసి, కులాస్థుని ముఖ్యమంత్రిగా బిజెపి ప్రకటించినందుకు బిఆర్ఎస్ పార్టీ నుంచి ముదిరాజులకు సీట్లు కేటాయించనందున నిరసన వ్యక్తం చేస్తూ చింతకాయల వేణుగోపాల్ ,వెంకటన్న, లక్ష్మన్న, హనుమన్న తోపాటు 50 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు కేంద్ర ఎరువుల రసాయన శాఖ మంత్రివర్యులు భగవత్ కుబ దేవరకద్ర ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది దేవరకద్ర నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని ఒక అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేసి చూపిస్తా అని దేవరకద్ర బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంభిరాజు దేవరకద్ర నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కే రమేష్ బిజెపి మండల అధ్యక్షులు దశరథ్ బిజెపి నాయకులు నరేందర్ జి మనోహర్ డి చంద్రుడు బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వనపర్తిలో రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి : వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభ కు రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నేతలు, మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. వారితో పాటు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల, ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, ఆయా మండలాల యువజన సంఘాల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ల అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## సొంతగూటికి చేరిన మొగిలి



**పెద్దమందడి మేజర్ న్యూస్:** పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన మొగిలి సత్యా రెడ్డి సొంతగూటికి (కాంగ్రెస్‌లో) చేరారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన ఆయన కొన్ని అనివార్య కారణాలవల్ల టిఆర్ఎస్ నుంచి బయటికి వచ్చి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిన్నారెడ్డి పక్షాన నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులయ్యారు. ఆయన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆయనకు గద్వాల ఇన్చార్జిగా కూడా బాధ్యతలు అప్పగించారు. ఇదే క్రమంలో ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకొని ఏఐసీసీ పెద్దలకు మరింత దగ్గరయ్యారు. అయినప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవల బిఆర్ఎస్‌లో చేరారు. ఈ నేథ్యంలో రాష్ట్రంలో, వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ వేవ్ బాగా కనిపిస్తుండడంతో ఏఐసీసీ పెద్దల సూచన మేరకు సోమవారం ఉదయం హైదరాబాదులోని రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి గెలుపుకు కృషి చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

## రేవంత్ రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కర్నాటక విద్యాశాఖ మంత్రి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రం లో పాలిటెక్నిక్ కళా శాల మైదానంలో మంగళ వారం జరిగే రేవంత్ రెడ్డి బహిరంగ సభ స్థలాన్ని కర్ణాటక విద్యా శాఖ మంత్రి సుధాకర్ పరిశీలించారు. బహిరంగ సభ సంబందించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి సెగ్మెంట్‌లో గోపాల్ పేట మండలంలో రేవంత్ రెడ్డి రోడ్డు షో ఉంటుందన్నారు. ఆతర్వాత వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఆయనతో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎన్నికల అబ్జర్వర్ బివి మోహన్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేఘారెడ్డి , జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులుగా చీర్ల చందర్ తదితరులు పరిశీలించి న వారిలో ఉన్నారు.

## ఆహార, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు ఆహార వ్యక్తిగత శుభ్రత తప్పనిసరిగా పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెం గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆహార పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై నాగర్ కర్నూల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వంట చేసే మహిళ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పరిశుభ్రత ప్రాముఖ్యత ఆవశ్యకత గురించి వివరించారు. అదేవిధంగా గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జోష్ణ మాట్లాడుతూ వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించవలనన నీమములను వివరించారు. కూరగాయలను కడిగేటప్పుడు వండేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, మాంసాహారం వండేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు స్టాకు నిలువ చేసే విదానాలు నిలువ చేసిన ధాన్యాల చీడ పీడల నియంత్ర,నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చైతన్య గర్ల్ వంట చేసే సిబ్బంది పాల్గొన్నారు.

## బారాస ఇంటింటి ప్రచారం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలోని పల్లె పల్లెలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నాగసానిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం సర్పంచ్ ఆంజనేయులు, రాజు యాదవ్,యువకుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సువర్ణ, డీలర్ నాగరాజు, కావాలి శేఖర్, కృష్ణ, రఘుపతి, రామకృష్ణ, దయాకర్, సురేష్, నరేష్ గౌడ్, లోకేష్, శ్రీధర్ సాయిలు, అరుణ్, రవి, ఎం శేఖర్ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బిజెపికి అధికారమిస్తే బడుగుబలహీన వర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి

### - రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్.ఈటల రాజేందర్





వెల్దండ. రాష్ట్రవ్యాప్తంగా కల్వకుర్తి లాంటి సంకేతాలు అందాలని బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిజెపి సకలజనుల విజయసంకల్ప ఎన్నికల బహిరంగ సభ ను కల్వకుర్తి బిజెపి అభ్యర్థి ఆచారి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఢిల్లీ సర్కార్ మెడలు ఉంచడానికి మొదటగా రాజీనామా చేశానని అన్నారు. కెసిఆర్ ఓటు వేస్తే. ఇంట్లో ఒకరికే పెన్షన్. ఇస్తాడని బిజెపికి ఓటు వేస్తే అర్హులైన భార్యాభర్తల ఇద్దరికీ పెన్షన్ అందిస్తుందని. ఈటెల హామీ ఇచ్చారు. తెలంగాణకు చెందిన సంపద ముఖ్యమంత్రి కేసీఆర్ హర్యానా. గుజరాత్. పంజాబ్ రాష్ట్రాలకు చెందిన రైతులకు పంచుతున్నాడని తెలంగాణ రైతులు ఆత్మహత్య చేసుకుంటే వారిని పరామర్శించిన పాపాన పోలేదని అన్నారు. అప్ కి సర్కార్ కిసాన్ కి సర్కార్ అని నినాదాలు ఇస్తున్న కెసిఆర్ మాట ఇస్తే మోసం చేయడం కెసిఆర్ నైజం అన్నారు. కల్వకుర్తి ప్రజల కష్టాల గురించి ఏనాడు గత అసెంబ్లీలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడిన దాఖలాలు లేవన్నారు, కల్వకుర్తి ప్రజలను నమ్ముకొని 5 సార్లు ఓటమిని చవిచూసిన ఏనాడు నిరుత్సాహ పడకుండా ప్రజా ఉద్యమాలు చేసిన ఏకైక నాయకుడు ఆచారి అలాంటి నాయకుడికి ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తాడు. అవకాశం ఇవ్వండి ఇంటి బిడ్డలా పనిచేస్తాడు, దేశంలో. రాష్ట్రంలో వచ్చేది బిజెపి సర్కారే. గజకర్ణ గోకర్ణ విద్యలు కెసిఆర్ దగ్గరే ఉన్నాయి. బందులన్నీ బందు పెట్టి ఎన్నికలలో పావులుగా వాడుకుంటున్న వ్యక్తి కేసీఆర్, దేశంలో మొట్టమొదటిసారిగా దళితున్ని రాష్ట్రపతిని చేసింది. గిరిజన జాతికి చెందిన మహిళల రాష్ట్రపతి చేసింది బిజెపి మోడీ సర్కారే. సమ్మె చేయడానికి వీలు లేదని సంఘాలు ఉండకూడదు అని 1700 మంది పారిశుధ్య కార్మికులను తొలగించినందుకు కేసీఆర్ ను ప్రశ్నించా. కాబట్టే భూ కబ్జా చేశానంటూ నిందలు వేస్తే బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని ఆయన అన్నారు. కెసిఆర్ నీది కిసాన్ సర్కార్ అయితే రైతులకు మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు. ఈ దేశంలో వరి రైతులకు క్వింటాలు కు రూ. 3100 మద్దతు ధర ప్రకటించింది బిజెపి అని మాట ఇస్తే తప్పే వ్యక్తి కెసిఆర్ మాట ఇస్తే తప్పని వ్యక్తి మోడీ నిరుద్యోగులకు ప్రభుత్వ ప్రైవేటుపరంగా ఉద్యోగాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే కృష్ణా నాయక్. బిజెపి తాలూకా ఇంచాడు శేఖర్ రెడ్డి. ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గోరటి నరసింహ. రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగం శ్రీను, బిజెపి సీనియర్ నాయకులు చిందమ్. కృష్ణయ్య. బండెల రామచంద్రారెడ్డి. ఎన్నం విజేందర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య నక్కెర కంతి శ్రీనివాసులు.ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్లు యాదమ్మ శ్రీశైలం యాదవ్, గజ్జె యాదమ్మ, చేట్టిమల్ల చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్. దివ్య శ్రీకాంత్ సింగ్ దుడ్డు కృష్ణ యాదవ్. తల్లోజు విజయ కృష్ణ, ఏలే రమేష్, ఏలే మహేష్, ఖాజా. నాగిశెట్టి. ఆనంద్. సామ మల్లారెడ్డి. సామ తిరుమలరెడ్డి.దండు శ్రీను. జానయ్య. సంతోష్ చారి. పాండు. రమేష్. మల్లేష్. బిజెపి నాయకులు. కార్యకర్తలు. అభిమానులు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఇస్రంపల్లి పుట్టపల్లి రాజోలి వెంకంపల్లి మరియు కౌకుంట్ల మండలంలో సోమవారం ఎన్నికల ప్రచార ర్యాలీగా వచ్చి, ప్రచార కార్యక్రమంలో భాగంగా కౌకుంట్ల మండలంలో జిఎంఆర్‌కు, సీతా దయాకర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కౌకుంట్లలో కాంగ్రెస్ సునామి కొనసాగుతుందని, మధుసూదన్ రెడ్డి గెలుపుతో దేవరకద్ర ముఖచిత్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కౌకుంట్ల మండల జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అరవింద్ రెడ్డి, మండల అధ్యక్షులు ఇస్రంపల్లి రాఘవేందర్ రెడ్డి, మరియు కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదు : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



**కృష్ణ మేజర్ న్యూస్:** గత మూడు సార్లు ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఉన్న మక్తల్ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని, చేగుంట, కృష్ణ అయినాపూర్, కుసుమూర్తి, గుర్జాల్, హిందూపూర్ ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే మక్తల్ నియోజకవర్గాని అభివృద్ధి చేసి చూపిస్తా అని కాంగ్రెస్ మేనిఫెస్టో లో అంశాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు,యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోచేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిద్ధార్థ్ రెడ్డి, రాజప్ప గౌడ, పల్లె సురేష్, అలీ, ఆనంద్ గౌడ్ , ప్రభాకర్ రెడ్డి, విఠల్,బసన గౌడ్, వీరేంద్ర పాటిల్,రఘు,శివరామ రెడ్డి, సినియార్ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఒక్క ఎల్వోసి ఇచ్చి ఉంటే ప్రాణం పోయేది కాదు

### - మాజీ మంత్రి సహాయం చేసి ఉంటే నిండు ప్రాణం బ్రతికేది
### - అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 11వ. వార్డు ఇందిరా కాలనీకి చెందిన ఖైరత్ రమిజీల కూతురు ఆఫ్రిన్ గత కొన్ని నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మరణించడం జరిగింది. గతంలోనే అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న ఆఫ్రిన్ అనారోగ్యం పరిస్థితి తెలుసుకొని అబ్దుల్ కలాం ఫౌండేషన్ నుండి 3లక్షల రూపాయలు పెట్టి ఆఫ్రీన్‌కు వైద్యం చేయించారు. అప్పటికి ఆ అమ్మాయి యొక్క ఆరోగ్యం కాస్త మెరుగుపడిన పూర్తిస్థాయిలో వైద్యం చేయించుకోవడానికి ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే, మాజీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన కానీ ఏ ఒక్కరు కూడా స్పందించలేదని. ఎమ్మెల్యే ఒక ఎల్వోసి ఇచ్చిన మాజీ మంత్రి కొంత సహాయం చేసిన నిండు ప్రాణము ఈరోజు బలైఏది కాదని ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న మాట్లాడుతూ ఆఫ్రిన్ మరణ వార్త వినగానే మనసులో చాలా దిగ్భ్రాంతికి గురయ్యానని ఇది చాలా బాధాకర విషయమని ఆ కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పిస్తూ తక్షణ సహాయంగా 30 వేల రూపాయలను ఆఫ్రీన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగోటం రామన్న, శ్రీకాంత్, శ్యాములు, శాంసంగ్ నాగరాజు, మూర్తి, సందీప్, లాల్, మహమ్మద్, సందీప్ యాదవ్, తిరుపాల్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో నాయకులు సయ్యద్ ముసాక్, సయ్యద్ జమీల్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీనివాసపురం కాంగ్రెస్ మాజీ సర్పంచ్ సురేష్ తో పాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు, నాగమ్మ తండా సర్పంచ్ మురళి తో పాటు 10 మంది తండా నాయకులు వేరువేరుగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** నాగరాల ఫస్ట్ సెంటర్‌లో ఈరోజు ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ప్రచారం లో భాగంగా శ్రీ రంగాపూర్ మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను వివరిస్తున్నటువంటి నాయకులు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, నాగరాల గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు, శేఖర్, కురుమూర్తి, శివ, గోపాల్, శివుడు, బాలరాజ్, రాజేందర్, నరసింహ, నాగరాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖిలఘనపురంలో బిఆర్ఎస్ ప్రచారం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఖిల్లా ఘనపురం మండలంలో మంత్రి నిరంజన్ రెడ్డి కూతుర్లు డాక్టర్ ప్రత్యుష , తేజశ్విని స్థానిక నాయకులతో కలిసి సోమవారం తిరుమలాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి భారి మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. వారివెంట మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో బిజెపి పార్టి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో సోమవారం నాడు వనపర్తి నియోజకవర్గానికి బిజెపి బలపర్చిన అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఒగ్గు పరశురాం ,బూతు అధ్యక్షులు దొడ్డి మల్లయ్య, కర్ణిక శ్రీశైలం, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు రాము,రామకృష్ణ ,ఆనంద్ ,నరేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బిజినపల్లి మండల కేంద్రంలో నేడు జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కూచుకుల్లా స్పందన కోరారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్లా రాజేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ గవర్నమెంట్ గెలిచిన వెంటనే అమలు చేస్తుందని ఆమె తెలిపారు. బిజినపల్లి మండలంలో జరిగే భారీ బహిరంగ సభకు రేవంత్ రెడ్డి వస్తున్నందున కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడూరు జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి రేణుక మల్లయ్య, శివశంకర్, సంద మల్లయ్య, మాజీ సర్పంచ్ నిరంజన్ వంక నారాయణ, కుమ్మరి రాములు, చిన్న కురుమయ్య మేస్త్రి, సాంబశివుడు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**మానవపాడు మేజర్ న్యూస్:** అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న బైక్ ను పోలీసులు పట్టుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రాము కథనం ప్రకారం... మానవపాడు మండల కేంద్రం నుంచి అమరవాయి మీదుగా కలుకుంట్లకు చెందిన చాకలి వెంకటేష్ బైక్ మీద మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు.బైక్ విలువ రూ 25 వేలు ఉంటుందని అలాగే 11.5 లీటర్ల మద్యం ,దాని విలువ రూ.12 వేలు ఉంటుందని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.అక్రమంగా మద్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## లిఫ్టును పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగు లాంబ లిఫ్టునా సోమవారం రోజు ఇరిగేషన్ ఈ ఈ విజయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ లిఫ్టు కింద 3400 ఎకరాలకు అల్లంపూర్ తుంగభద్ర నది నుండి నీళ్లు పారించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. లిఫ్ట్ కు సంబంధించిన కాంట్రాక్టర్ ఆయా పనులు చేయకుండా పెండింగ్లో ఉండడంతో పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని ఈ తెలిపారు. తూములు డ్రాప్స్ రెగ్యులేటర్స్ పనులు ఇంకా చేయవలసి ఉన్నదని ఇట్టి పనులకు గతంలోనే నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్ తో త్వరలోనే పూర్తి చేయిస్తామని ఇరిగేషన్ ఈ ఈ తెలిపారు. ఈ పనులు పూర్తయినచో లిఫ్ట్ నుండి వచ్చే నీరు వృధా కాకుండా రైతులు తమ పంట పొలాలకు పుష్కలంగా నీరు కట్టుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్టు చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ లక్ష్మీనారాయణ, రావు తదితరులు పాల్గొన్నారు.

## మెగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
### -మంగంపల్లి సర్పంచ్ తుడి శారదా రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మెగారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న తుడి మెగారెడ్డి సతీమణి మంగంపల్లి సర్పంచ్ తుడి శారదా రెడ్డికి మద్దతుగా పెద్దమందడి ప్రజలు ఘన స్వాగతం పలికి ప్రచారాన్ని నిర్వహించారు. ఇట్టి ప్రచారంలో పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి మనిగిల్ల సర్పంచ్ సరిత తిరుపతి రెడ్డి ముందరి తండా సర్పంచ్ జయంతి, రాఘవేందర్ రవి రామాంజనేయులు ఎంపిటిసి మాజీ బుచ్చన్న కొమ్ము సాయిబాబు ఎం మన్మంతు కె నాగరాజు గ్రామ సభ్యులు సభ్యురాలు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## జిల్లాలో శాసనసభ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించండి
### - రాష్ట్ర స్థాయి ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి. నాయక్
### - రాష్ట్రస్థాయి ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** శాసనసభ ఎన్నికలలో భాగంగా పంపిణీ చేసే ఓటరు సమాచార చీటీలను జాగ్రత్తగా పంపిణీ చేయాలని, ఎన్నికల నిర్వహణలో ప్రజలతోపాటు రాజకీయ పార్టీల అభ్యర్థులకు ప్రతి సమాచారాన్ని అందజేస్తూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నియమించబడిన రాష్ట్రస్థాయి ప్రత్యేక సాధారణ పరిశీలకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ వి. నాయక్ తెలిపారు. జిల్లాకునియమితులైన నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు మిథిలేష్ మిశ్రా, సతీష్ కుమార్ పోలీస్ ఇలియాస్ కే పి ఏ, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, అదనపు ఎస్పీ రామేశ్వర్, రిటర్నింగ్ అధికారులు వెంకట్ రెడ్డి, గోపిరామ్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నిరుద్యోగం, ధరల పెరుగుదల పేదలకు గుదిబండ
### - ప్రగతిశీల సమాజ్‌పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్

మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ధరల పెరుగుదల నిరుద్యోగం పేద ప్రజలకు గుదిబండలా మారిందని ప్రగతిశీల సమాజ్‌పార్టీ అభ్యర్థి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. ఈ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న ఖాదర్ మహబూబ్‌నగర్ నుండి పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తన మద్దతు దారులతో సమావేశం నిర్వహించారు. టిఆర్‌యస్ కాంగ్రెస్ రెండు పార్టీలు డైలమాలో ఉన్నాయని అందుకే ఉచిత పథకాలు ప్రకటిస్తున్నాయని విమర్శించారు.

## శ్రీనాథ్‌కు డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పి యు మేజర్‌న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలోని మైక్రో బయాలజీ విభాగం పిండి కువన్ కుమార్ మార్గదర్శకత్యంలో తన పరిశోధనలు విజయవంతంగా పూర్తి చేసి సోమవారం పరిశోధకుడు రెబ్బ రాజె శ్రీనాథ్‌కు డాక్టరేట్ లభించింది. పీహెచ్డీ డాక్టరేట్ను పి యు ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, మరియు రిజిస్టర్ గిరిజ అందజేశారు "సూక్ష్మ జీవుల సంవర్ధనం చేయగలిగే మరియు సంవర్ధనం చేయాలని లైపేస్ మరియు ప్రోటియేజ్ ఎంజైములు" అనే అంశం పై చేసిన పరిశోదనకు ఆయనకు డాక్టరేట్ లభించింది. శ్రీనాథ్ పరిశోధనలో భాగంగా సిఆర్ఐడిఏ వంటి పరిశోధన సంస్థల్లో పనిచేశాడు 2017 వ సంవత్సరంలో పిహెచ్డీలో చేరిన ఈయనకు అత్యున్నత సంపుటిలుగా భావించే చర్నల్ ఆఫ్ మైక్రోబయాలజీ మరియు ఇండియన్ జర్నల్ ఆఫ్ బయో కెమిస్ట్రీ బయో ఫిజిక్స్ తోపాటు మరో మూడు సంపుటలో ప్రచురణలు ఉంటున్న మైక్రోబయాలజీ విభాగం అధిపతి డాక్టర్ శాంతి ప్రియ, అసోసియేటర్ ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి, మరియు అసోసియేటెడ్ ప్రొఫెసర్ ఎన్ కిషోర్లు అభినందించారు .రాజ్ శ్రీనాథ్ పరిశోధనలతో పాటు జాతీయ అర్హత పరీక్ష నెట్, ఐసిఏఆర్, నెట్ ఏపీ ఎస్ఇటి, గేట్ఐసిఎంఆర్ఐఆర్ఎఫ్ వంటి ప్రతిష్టాత్మక జాతీయ పరీక్షలలో ప్రతిభను కనబరచడంతో పాటు తన పరిశోధనా సంపుటులను అంతర్జాతీయ సమ్మేళనాల్లో ప్రదర్శించారు .బెస్ట్ పోస్టర్ బహుమతి పొందిన శ్రీనాథ్ ను ప్రొఫెసర్ పెండి పవన్ కుమార్ అభినందించారు. రెబ్బ రాజ శ్రీనాథ్ కు డాక్టర్ రేటు రావడంపట్ల తల్లి చంద్రకళ ,భార్య సరోజ, మరియు తమ్ముడు వివేక్ తో పాటు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోనీ బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ తల్లికి పూజలు చేసి గడపగడపకు ఎన్నికల ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గాడు మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి నాయకులు సుధాకర్ రావు శివన్న జగన్ శేఖర్ శంకర్ దేవరాజ్ యాదవ్ నగేష్ తదితరులున్నారు.

## రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి
### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్ జగదీశ్వర్ రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం జిల్లాకు విచ్చేయుచున్న, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభను విజయవంతం చేయాలని వెలటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎల్ అనంతరెడ్డి జిఎల్ మహేశ్వర్ రెడ్డి వడ్డే శేఖర్ కావలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు పియు స్త్రీల కబడ్డీ జట్టు



**మహబూబ్నగర్ పి యు మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయ స్త్రీల కబడ్డీ జట్టు సోమవారం బయలుదేరింది .పోటీలు అలగప్ప యూనివర్సిటీ తమిళనాడులో ఈ నెల 22 నుండి 26 వరకు నిర్వహించబడును. పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ గిరిజ మంగతాయారు క్రీడాకారులను ట్రాక్ సూట్ మరియు టీం యూనిఫామ్ ను అందించి వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి మరియు యూనివర్సిటీ పీడీ డాక్టర్ వైఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచారం



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి శ్రీహరి గెలుపు కోసం మక్తల్ పట్టణంలోని 3'వ వార్డ్ లో,ఇంటింటా ప్రచార కార్యక్రమాని" ముమ్మరంగా సాగించారు.మన ఆకాంక్షాన్ని, ఆశయాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని మనకు ఇచ్చిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం, ఋణం తీర్చుకుందాం అని 3' వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీ వాకిటి శ్రీహరిని గెలిపిస్తే మన 3'వ వార్డ్ లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో 3'వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రెం అంజప్ప, పెద్దింటి మాల్లేష్, మాలకటి రాములు యం.పి.టి.సి, బండరి బీమేష్ మాజీ కౌన్సిలర్, కర్రెమ్ హన్మంతు మాజీ కౌన్సిలర్, జుట్ల ఆనంద్ కుమార్, జుట్ల వెంకటేష్, మ్యాతరి శిరియల్, పొర్ల నర్సిములు, జుట్ల వెంకటపతి రాజు, చిన్న బీమేష్, పొర్ల నరేందర్, తల్వార్ నరేష్, బ్యాగారి సురేష్ కుమార్, బిడ్డప్ప గౌడ్ మరియు వార్డ్ యువకులు బారిఎత్తున పాల్గొన్నారు.

## బలవంతంగా తనను బీఆరెస్ కండువా కప్పారని తిరిగి కాంగ్రెస్ గూటికి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే లక్ష్మరెడ్డి తనను బలవంతంగా బీఆరెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అని మల్లరెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదయ్య తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్నానని అని అన్నారు. అయన ఆవేదన చెంది మనస్థాపనికి గురై తన మనసులో మాటను కాంగ్రెస్ నాయకులు జనంపల్లి దూష్యంత్ రెడ్డికి చెప్పి అయన చేతులమీదుగ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ కండువ వేసుకోని సొంత గూటికి చేరారు.అలాగే ఆయనతో పాటు మరో 10 మంది మల్లరెడ్డిపల్లి %ఎతీం% పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేర్పించారు.

## జాతీయస్థాయి యోగాసన పోటీలకు క్రీడాకారుల పయనం



**మహబూబ్‌నగర్ క్రీడా విభాగం మేజర్‌న్యూస్:** ఈనెల 23 నుండి 26వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో నిర్వహించే సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి క్రీడాకారులు ఎంపికయ్యారని నిర్వాహకులు బాలరాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 5 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఉమ్మడి జిల్లా యోగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే రాములు ,బాలరాజు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

## ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వెంకటరామిరెడ్డి నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దివంగత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి కూతురు ఫర్నిక రెడ్డిని తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వెంకటరామిరెడ్డి తెలిపారు.

## విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి

**మండల పరిధిలోని** కురుమూర్తి గ్రామానికి చెందిన కటికే మహేష్(46) విద్యుత్ షాక్ గురై మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. మృతుడు రేకుల ఇంట్లో ఇనుప స్తంభానికి తాకడంతో విద్యుత్ షాక్ కారణంగా అపస్మారక స్థితిలో పడిపోవడంతో భార్య కటికే చంద్రబాయి భర్త చేయి పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగలడంతో వెంటనే చుట్టుపక్కల వాళ్ళని పిలిచి ఇంట్లో విద్యుత్తును నిలిపివేశారు. అప్పటికి విద్యుత్ షాక్ గురై భర్త చనిపోయి ఉన్నాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చాయ్ బాగా ఉంది గోపాల్ : లక్ష్మారెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గ బీఆరెస్ పార్టీ అభ్యర్థి ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి నవాబ్ పేట పరిధిలోని గ్రామాల్లో నుంచి ప్రచారంలో భాగం గా మండల కేంద్రంలోని శివాలయం దగ్గర శ్రీరామ హోటల్‌లో చాయ్ తాగుతూ మండలంలో రాజకీయ చర్చలపై గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు . జడ్చర్ల ప్రజల ఆశీస్సులతో మరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు తన చాయ్ మాదిరిగానే అమృతం లాంటి తీయనైన మాటలతో లక్ష్మారెడ్డి మనసు దోచుకున్నారు. ఎంఎల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గోపాల్ లాంటి శ్రమ పడి పని చేసే వారికి ముఖ్య మంత్రి కేసీఆర్ అండగా నిలిచి మరింత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు మార్కెట్ చైర్మన్ మెండె లక్ష్మయ్య ప్రతాప్ మధుసూదన్ రెడ్డి వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి రాంప్రసాద్ నాగిరెడ్డి సర్పంచ్ గోపాల్ గౌడ్ యువత అధ్యక్షుడు మెండె శ్రీనివాస్ ప్రకాష్ సంజీవరెడ్డి బీఆరెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల పరిధిలోని కర్ని గ్రామంలో బిఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వాకిటి శ్రీహరి షాలువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కర్ని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ రఘు గౌడ్ ప్రజల మనిషిగా పేరుపొందిన ఒకసారి సర్పంచుగా ఒకసారి ఎంపిటిసి అభ్యర్థిగా రాజకీయంగా ఇంకా ఎదగాలని రాజకీయమే నా జీవితమని రాజకీయాల్లో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ రాఘవేంద్ర గౌడ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన వాటి శ్రీహరి అన్న గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులుకోళ్ల వెంకటేష్, లక్ష్మారెడ్డి, కావలి శ్రీహరి, రవికుమార్ యాదవ్, ఆంజనేయులు గౌడ్, గోపిగౌడ్, గోపాల్ రెడ్డి, చంద్రకాంత్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్, మల్లేష్, భీమేష్, మైబు, గాసం భగవంతు, నజీమ్ పాల్గొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం గాదిర్యాల్ గ్రామంలో ని 3'వ వార్డ్ లో,ఇంటింటా ప్రచార కార్యక్రమాని" ముమ్మరంగా సాగించారు.మన ఆకాంక్షాన్ని, ఆశయాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని మనకు ఇచ్చిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం, ఋణం తీర్చుకుందాం అని 3' వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రామ్మోహన్ రెడ్డి గెలిపిస్తే మన 3'వ వార్డ్ లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 3'వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల వెంకటయ్య. పిట్టల పెద్ద వెంకయ్య. గోపాల్ రెడ్డి. బాల్రాజ్. జి చంద్రయ్య. బుద్దయ్య . వెంకట్ రాములు. అంజి. చిన్నప్ప. శ్రీను. కృష్ణ. వెంకటయ్య. రాములు. ఆంజనేయులు.బి.హనుమంతు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఎన్నికల సందర్భంగా కసాపురం రోడ్డు మార్గం లో అక్రమంగా 11.16 లీటర్ల మద్యం బాటిల్ కర్నూలు జిల్లా మిడ్తూర్ మండలం పై పాలెం గ్రామానికి చెందిన పి వెంకటేశ్వర్లు బైకుపై మద్యం పార్టీలను తీసుకు వెళుండగా అల్లంపూర్ ఎస్సై రమేష్‌కుఅందిన సమాచారం మేరకు అక్రమంగా మద్యం బాటిల్ అని తీసుకు వెళుతున్న వ్యక్తిని పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీటి విలువ రు 37,276 ఉంటుందని అన్నారు. అక్రమంగా మద్యం తీసుకు వెళుతున్న వ్యక్తి బైకు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ సుంకన్ బాబు పోలీస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల బంగారం చోరీ

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వచ్చిన భక్తులకు దొంగల చేతివాటాన్ని చూపించారు. సోమవారం జాతరకు వచ్చిన మహిళ భక్తుల మంగళ సూత్రాలు చోరీకి గురయ్యాయని ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి వచ్చిన మహబూబ్నగర్ జిల్లా కోట కదిరే గ్రామానికి చెందిన కోస్గి మంజుల, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన కోరి స్వాతి ఇరువురు మహిళా భక్తురాల బంగారు మంగళ సూత్రాలు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి చోరీకి గురయ్యాయని ఎస్ఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పోలీస్ కవాతు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని తాడపత్రి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా జరగాలని సోమవారం కేంద్ర పోలీసులు బలగాలతో మార్చి ఫాస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది డి 614 కంపెనీకి చెందిన 25 మంది సిబ్బందితో పోలీసులకు నిర్వహించారు.

## అనుజ్ఞా రెడ్డికి మద్దతుగా వనపర్తిలో ఈనెల 22న రోడ్డు షో బహిరంగ సభ

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రం లో ఈనెల 22న బీజేపీ ఆధ్వర్యంలో రోడ్డు షో,బహి రంగ సభ నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్ది రాజు తెలిపారు. వనపర్తి అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బూజల అనుజ్ఞ రెడ్డి కి మద్దతుగా పట్టణంలో ని భగీరథ చౌరస్తాలో రోడ్ షో ప్రారంభమై చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డికి మద్దతుగా యువమోర్చా జాతీయ అధ్యక్షులు బెంగళూరు దక్షిణ నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు యువ నాయకులు తేజస్వి సూర్య పాల్గొనే రోడ్ షో లో వేలాది ద్విచక్ర వాహనాల ర్యాలీతో స్వాగతం పలకడం జరిగిందని ఆయన చెప్పారు. భగీరథ చౌరస్తా,ఇందిరాపార్క్, శంకర్ గంజ్ , బ్రాహ్మణ వీధి, గాంధీ చౌక్, మారెమ్మ కుంట, అంబేద్కర్ చౌరస్తా మీదుగా రాజీవ్ చౌరస్తాకు చేరుకొని చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తాలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## బీజేవైఎం నాయకులు బిఆర్ఎస్ లో చేరిక



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పల్లా రఘు, బీజేవైఎం నగర కార్యదర్శి రాజగోపాల్ సోమవారం ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు నియోజకవర్గం ఎస్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మరోసారి ఎస్ రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ యువతపై ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్ రాజేందర్ రెడ్డి గెలుపుకై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. వారికి కండువా వేసి ఎస్ రాజేందర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు గందె చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీపాద, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన నాయకులు సంతోష్ కుమార్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం యంత్రాల పనితీరు పై పూర్తి అవగాహన కలిగుండాలి

### - జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి

**గద్వాల మేజర్ న్యూస్ :** ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓ, ఏపి ఓలు ఈవిఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎం ఏ ఎల్ డి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు కలెక్టర్ హాజరైయ్యారు.

# ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

**- నేడు నాగర్‌కర్నూల్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాక**

**- మాజీ ఎంపీ మల్లురవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ డబ్బు అధికారంతో ఓట్లు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఒక్కో ఓటుకు మూడు నుంచి నాలుగు వేల రూపాయలు ఇచ్చేందుకు పథకం రూపకల్పన చేసినట్లు తమకు సమాచారం ఉందని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్యంగా ఉందని నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి ఆరోపించారు. సోమవారం సాయంత్రం నాగర్ కర్నూల్ లో ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి భవాని రెడ్డి తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా పోలీసుల చేత అణిచివేత ఆక్రమణలు ఇతర అవినీతి పనులతో విసిగిపోయిన ప్రజలు ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం మార్పు కోరుకుంటున్నారని ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధ పాలన కోసం బిఆర్ఎస్ బిజెపి లు మినహా రాజకీయ శక్తులన్నీ పునరేకీకరణకు సిద్ధంగా ఉన్నాయని ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం, నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన దీ మా వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే నల్లమట్టి ఇసుక ప్రభుత్వ భూముల ఆక్రమణ పోలీసుల చేత దొంగ కేసులు పెట్టించడం తదితర విషయాల గురించి మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి తనకు వివరించారని కోర్టులలో కేసు వేషాన్ని త్వరలోనే కెసిఆర్ కు నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి శిక్ష తప్పదని చెప్పాడని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే అత్యంత అవినీతిపరుడు అని చెప్పిన నాగం వారి చెంతకు చేరడం ఏంటి అని ప్రశ్నించారు. రాజకీయాల్లో తనకు ఇష్టమైన పార్టీని ఎంచుకోవడం వారికి స్వేచ్ఛ ఉందని అయితే జైలుకు పంపిస్తానన్న వ్యక్తులతో జతకట్టడమేంటని ప్రశ్నించారు

**నేడు రేవంత్ రెడ్డి రాక..** ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మధ్యాహ్నం పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తదితరులు నాగర్‌కర్నూల్ రానున్నట్టు ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి వెల్లడించారు. బిజినపల్లి మండల కేంద్రంలో మధ్యాహ్నం ఒంటిగంటకు భారీ బహిరంగ సభ ఉంటుందని ప్రజలు ఈ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిదల రాము, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు హబీబుర్రహ్మాన్, మాజీ మార్కెట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి ,ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# భీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** గ్రామ గ్రామాలలో భీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలో ఉన్న గాంధీనగర్ ,కోయిల్ కొండ, చింతల్ తండా , జమాల్ పుర్ ,పలుగుతాండా ఎమ్మెల్యే పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని తెలియజేశారు. మండలంలో ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు రవీందర్ రెడ్డి, జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ ఎంపిపి అర్జమన్ ఫాతిమా , మండల రైతు కన్వీనర్ మల్లయ్య యాదవ్, జిల్లా రైతు కమిటీ మెంబర్ శ్రీనివాస రెడ్డి, సర్పంచులు హీరాలాల్ నారాయణరెడ్డి, భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మోదీపురం రవి, బచ్చిరెడ్డి, షమీం, శ్రీధర్ రెడ్డి, రాజ్ కుమార్, వెంకట్ నాయక్, నారాయణ గౌడ్, శ్యాంసుందర్ జి, లక్కీ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అబద్ధపు ప్రచారం మానుకోవాలి...

**- సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి**




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సీఎం కేసీఆర్ అబద్ధపు ప్రచారం మానుకోవాలని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ లతో కలిసి వంశీచందర్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేసి రాజా రంజక పాలన అందిస్తామని వంశీచంద్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కల్వకుర్తిలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ బహిరంగ సభలో కెసిఆర్ మాట్లాడిన మాటలు అబద్ధపూరితమన్నారు. కేఎల్ ఐ ద్వారా కల్వకుర్తికి 90 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. సీఎం స్థాయిలో ప్రజలకు అబద్ధాలు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 45 వేల ఎకరాలకు కు మించి సాగునీరు ఇస్తే తమ పార్టీ అభ్యర్థి కోటి నుండి తప్పుకుంటడని వంశీచంద్ రెడ్డి సవాల్ విసిరారు. లేనిచో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశ్వసనీయతకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరుస్తామన్నారు. కెసిఆర్ ప్రసంగమే బిఆర్ఎస్ పతనానికి నాంది పలుకుతుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చినందుకే కేసీఆర్ పూర్తిస్థాయిలో ప్రసంగం చేయలేదని ఎద్దేవా చేశారు. పిఆర్ఎల్ఐ ద్వారా కల్వకుర్తికి చుక్కనీరు రాలేదని మండిపడ్డారు. అనంతరం అభ్యర్థి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి నిరోధకులు జైపాల్ యాదవ్, ఆచారిలు అని వండిపడ్డారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేయడమే బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు పనిగా పెట్టుకున్నారని అది సంస్కారం కాదని హితవుపలికారు. చేతనైతే అభివృద్ధి చేసి చూపించాలి కానీ వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైనది కాదన్నారు. ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ సభ్యులుగా ఆచారి లు ఉండి కల్వకుర్తి ప్రాంతానికి ఏమీ అభివృద్ధి చేశారు ప్రజలకు తెలపాలని ప్రశ్నించారు. అభివృద్ధి చేయలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న కాలంలోనే ఈ ప్రాంత%శీ% అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో విద్య వైద్య రంగం పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత దూషణలకు దిగితే సహించేది లేదని నారాయణరెడ్డి హెచ్చరించారు. డిగ్రీ, పీజీ, ఆసుపత్రి ఏర్పాటు తదితర హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధికి నోచుకోక పూర్తిగా అన్యాయానికి గురైందని కశిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డి -82 కాల్వ నుండి నేటికీ చుక్క నీరు రావట్లేదన్నారు. నేటికీ భూ నిర్వాసితులకు పరిహారం రాక రైతులు ఇబ్బందుల పాలవుతున్న పట్టించుకునే నాధుడే లేడని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా గాలి మాటలు మాట్లాడటం జైపాల్ యాదవ్, ఆచారిలకు తగదని చురకలంటించారు. నియోజకవర్గంలో రోడ్లు దుస్థితి అధ్వానంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికే తాను బరిలో నిలిచినట్లు నారాయణరెడ్డి పునరుద్ఘటించారు. కార్యక్రమంలో అబ్జర్వేర్స్ అమర్ ఖాన్, మునీర్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హనుమ నాయక్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సారి అవకాశమివ్వండి

**- వనపర్తి బీజేపీ అభ్యర్థి అనుజ్ఞారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి సెగ్మెంట్ ను అభివృద్ధి చేయ డానికి బీజేపీ కి ఒక్క సారి ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వలని వనపర్తి బీజేపీ అభ్యర్థి అనుజ్ఞారెడ్డి కోరారు. సోమ వారం సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి టౌన్ లోని బసవన్న గడ్డ, రాంనగర్ సంత, బజార్, టీచర్స్ కాలనీ, జంగాలగుట్ట లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా ఎమ్మెల్యే బసవరాజు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి , కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షులు బచ్చు రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి రయన్న మొదలగువారు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఖర్చుల రికార్డులను రెండు రోజుల్లో సమర్పించాలి

**- ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝ**

**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల పోటీలో నిలబడ్డ అభ్యర్థులు, ఖర్చులకు సంబంధించిన బ్యాంకు, క్యాష్, క్రెడిట్ రికార్డులను రెండు రోజుల్లో సమర్పించాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాన్ఫరెన్సు హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ కుమార్ ఝ తొలి పరిశీలనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల అసెంబ్లీ ఎన్నికల పోటీలో నిలబడ్డ అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఉద్యానవన అధికారి అక్బర్, ఎన్నికల వ్యయ అధికారులు విజయ భాస్కర్, నారాయణ, వివిధ రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపటిలోపు ఓటరు స్లిప్‌లు అందించాలి : కలెక్టర్ రవి నాయక్

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 22 లోగా నూటికి నూరు శాతం ఓటరు సమాచార చీటీలను ఓటర్లకు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి జి .రవి నాయక్ ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 43శాతం మాత్రమే ఓటర్ సమాచార చీటీలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించలన్నారు. ఓటరు సమాచార చీటీల పంపిణీ పై సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి సెక్టోరల్ అధికారులు, బిఎల్ఓలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నూరు శాతం ఓటరు సమాచార చీటీలు పంపిణీ చేయనట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఓటర్ సమాచార చీటీలు ఓటర్లకు మాత్రమే అందజేయాలని, ఎక్కడైనా డబల్ ఓటు ఉన్న వారికి ఓటరు సమాచార స్లిప్పు ఇవ్వవద్దన్నారు. సెక్టోరల్ అధికారులు వారికి కేటాయించిన రూట్లలో తిరుగుతూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి,సెక్టోరల్ అధికారులు, బిఎల్వోలు ఈ టెలికాన్ఫెరెన్స్ కు హాజరయ్యారు.

# హోమ్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**- సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మీశ్రా**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం హోమ్ ఓటింగ్ పై మైక్రో అబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి సమావేశామైన జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మీశ్రా. వారు మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించే హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. హోమ్ ఓటింగ్ పై మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ, పోలింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ హోమ్ ఓటింగ్ కొరకు ఎనిమిది రూట్లలో ఎనిమిది బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. హోమ్ ఓటింగ్ నిర్వహించే అధికారులు సిబ్బంది అధికారిక హోమ్ ఓటర్ల లిస్టును, ఎలక్షన్ మెటీరియల్ను సరిచూసుకొని వెళ్లాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా అధికారులు పాటించాలన్నారు. హోమ్ వోటింగ్ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సురేష్, ఎన్నికల మైక్రో అబ్జర్వర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.